గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ దిలీప్ బి.భోసలే

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎ. రామలింగేశ్వర రావు

రెఫెర్డ్ కేసు నెంబరు.11/2004

ఉత్తర్వు: (గౌరవనీయన్యాయమూర్తి శ్రీ దిలీప్ బి. బోసలే గారిచే వెలువరించబడినది)

ఇన్ కం టాక్స్ ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్'ఏ' వారు తేది.07-01-2003 నాడు సూచించిన దృష్ట్యా, ఈ రెఫర్డ్ కేసు నమోదు చేయబడినది.ఇది అసెస్ మెంట్ సంవత్సరము 1981-82 నుండి 1983-84కు సంబంధించినది.సూచించబడిన ప్రశ్నఈ విధముగా విన్నది.

" కేసులోని వాస్తవాలు, పరిస్థితుల దృష్ట్యా, మదింపుదారుడు మెస్సర్స్. ట్రేడ్ మెక్ నాయర్ ఆఫ్ యు.ఎస్.ఏ.కు చెల్లించిన ఏక మొత్తముకు ఎస్.9(1)(i) నిబంధన మరియు వివరణ 1 ప్రకారము పన్ను వేయదగనిదని అప్పీలేట్ ట్రిబ్యునల్ తీర్మానించుట సరియైనదేనా? ఒడంబడికకు తేది.01-04-1976కు ముందు కేంద్ర ప్రభుత్వము యొక్క అంగీకారము లేనప్పటికీ, తేది.01-04-1976కు పూర్వము, ప్రభుత్వము వారు అంగీకరించిన సూచనల ప్రకారము అట్టి ఒడంబడిక లేకపోయిననూ, ట్రిబ్యునల్ వారిపై తీర్మానము సరియైనదేనా?

2. అన్ని అనెక్స్ ర్స్ (అనుబంధములు) రికార్డులో ఉంచుటకు అనేకమైన వకాశములు ఉన్నప్పటికీ, ఇప్పటి వరకు రెవెన్యూ వారు ఎటువంటి చర్య తీసుకొనలేదు. మరియు

ప్రతివాది మదింపుదారునకుఅందజేయుటకుఎటువంటి చర్య తీసుకొనలేదు.

3. ఈ పరిస్థితులలో ప్రాసిక్యూషన్ జరపని కారణము వలన, ఈ రెఫెర్డ్ కేసును, మేము కొట్టివేయవలసి వచ్చినది. ఆ ప్రకారము ఉత్తర్వులు జారీ కాబడును.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులేదు.

న్యాయమూర్తి దిలీప్ బి.భోసలే

న్యాయమూర్తి ఎ.రామలింగేశ్వరరావు

తేదీ: 17.03.2015టి
ఎం జే ఆర్